# బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పని చేయాలి

కార్యకర్తల సమావేశంలో మంత్రి మల్లారెడ్డి


శామీర్‌పేటలో ముఖ్యకార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి మల్లారెడ్డి.

**శామీర్‌పేట, అక్టోబర్ 22:** బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పని చేయాలని మంత్రి మల్లారెడ్డి సూచించారు. శామీర్‌పేట మండలం అలియాబాద్‌లోని సీఎంఆర్ కన్వెన్షన్‌లో ఆదివారం బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు అందించడంతో పాటు సంక్షేమ పథకాలు అందుకున్న ప్రతి ఒక్కరిని ఓటర్లుగా మార్చుకోవాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. గ్రామ స్థాయి పార్టీ శ్రేణులు కంకనబద్ధులై పని చేయాలన్నారు. పార్టీకి పని చేసే వారికి భవిష్యత్తులో ఎన్నో అవకాశాలు లభిస్తాయన్నారు. ఎన్నికల సమయంలో ఎంతో విలువైందని ప్రతి ఒక్కరు రాత్రింబవళ్లు పార్టీ బలోపేతం, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు లక్ష్యంగా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎండీ.జహంగీర్, మండల అధ్యక్షుడు సుదర్శన్, ప్రధాన కార్యదర్శి సతీష్‌రెడ్డి, ఎంపీపీ ఎల్లూభాయిబాబు, జడ్పీటీసీ అనిత లాలయ్య, రైతుబంధు మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాస్‌యాదవ్, సర్పంచ్‌లు వనజశ్రీనివాస్ రెడ్డి, భాస్కర్, సుజాత,డైరెక్టర్లు నరేందర్‌రెడ్డి, భూమిరెడ్డి, మాధవి, అజయలక్ష్మి, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు జహీరుద్దీన్, యూత్ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, మాజీ ఎంపీపీ సీత రాములుగౌడ్, జగదీశ్‌గౌడ్, గ్రామాల అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, రవి, సోని, నవీన్, రాములు, భాస్కర్‌రెడ్డి, నర్సింగ్‌రావు, శ్రీనివాస్, యాదగిరి, మురళి, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.


మూడోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని శామీర్‌పేట రైతుబంధు మండల అధ్యక్షుడు కంటం కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో శామీర్‌పేట మండలం అలియాబాద్‌లోని రత్నాలయంలో ప్రత్యేక పూజలు చేశారు.
–శామీర్‌పేట, అక్టోబర్ 22

## మల్లారెడ్డి గెలుపు కోసం కొమురవెల్లిలో పూజలు



**మేడ్చల్ రూరల్, అక్టోబర్ 22:** ఎన్నికల్లో మేడ్చల్ బీఆర్ఎస్ అభ్యర్థి మంత్రి మల్లారెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుపొందాలని కోరుతూ కొమురవెల్లి మల్లన్నకు మేడ్చల్ మండలంలోని గౌడవెల్లి గ్రామ బీఆర్ఎస్ నాయకులు ఆదివారం పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ జగన్‌రెడ్డి, ఉప సర్పంచ్ పెంటమ్మ, రైతు బంధు సమితి గ్రామ అధ్యక్షుడు శంకర్ యాదవ్, నాయకులు విగ్నేష్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ మ్యానిఫెస్టోతో గందరగోళంలో ప్రతిపక్షాలు


ప్రతాపసింగారంలో జరిగిన బూత్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న భద్రారెడ్డి

**ఘట్‌కేసర్ రూరల్, అక్టోబర్ 22:** బీఆర్ఎస్ మ్యానిఫెస్టోతో ప్రతిపక్షాల్లో గందరగోళం నెలకొందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మల్లారెడ్డి హెల్త్‌సిటీ చైర్మన్ చామకూర భద్రారెడ్డి అన్నారు. మండల పరిధి ప్రతాపసింగారంలో ఆదివారం జరిగిన బీఆర్ఎస్ బూత్ కమిటీ సమావేశంలోఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సీఎం కేసీఆర్ మ్యానిఫెస్టోలో పెట్టిన అద్భుతమైన పథకాలకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు వెంకటేశ్ గౌడ్, సర్పంచ్‌లు వెంకట్ రెడ్డి, శివశంకర్, రమాదేవి రాములు గౌడ్, ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు రమేశ్, ప్రధాన కార్యదర్శి కొండల్ రెడ్డి, మండల రైతు బంధు సమితి అధ్యక్షడు భిక్షపతి గౌడ్, నాయకులు ప్రవీన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఇంటింటికి బీఆర్ఎస్ మ్యానిఫెస్టో పత్రాలు పంపిణీ


పోచారం పరిధి 9వ వార్డు ఆర్‌జీకేలో మ్యానిఫెస్టో పత్రాలను ప్రజలకు అందజేస్తున్న కౌన్సిలర్ బాల్‌రెడ్డి

**ఘట్‌కేసర్,అక్టోబర్22:** బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టో పత్రాలను పోచారం మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు కౌన్సిలర్ బాల్‌రెడ్డి ఆర్‌జికె,12వ వార్డు కౌన్సిలర్ బి.హరిప్రసాద్‌రావు సంస్కృతి టౌన్‌షిప్,13 వార్డు కౌన్సిలర్ శ్రీలత బుచ్చిరెడ్డి ఆయా వార్డుల్లో అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి మల్లారెడ్డి ఆధ్వర్యంలో పోచారం మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రజలకు వివరించి ఓటు అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యుడు శంకర్,9వ వార్డు బీఆర్ఎస్ అధ్యక్షడు శ్రీనుగౌడ్,మహిళా అధ్యక్షురాలు దీప్తిరెడ్డి,12 వార్డు అధ్యక్షుడు శంకర్ గౌడ్,నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

## మంత్రి మల్లారెడ్డికి కురుమ సంఘం మద్దతు



బీఆర్ఎస్ పార్టీకే సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ బోడుప్పల్ నగరపాలక సంస్థ పరిధి చెంగిచర్ల కురుమ సంఘం ప్రతినిధులు ఆదివారం ప్రకటించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చామకూర మల్లారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని తీర్మానాంచారు.ఈ మేరకు కురుమలకు ఆత్మగౌరవ భవనం ఏర్పాటుకు కృషిచేయాలని మేయర్ సామల బుచ్చిరెడ్డి, స్థానిక పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి, డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీరవిగౌడ్ ఆద్వర్యంలో వినతిపత్రం సమర్పించారు.కార్యక్రమంలో కార్పొరేటర్ జంగయ్యాయాదవ్, నాయకులు రవిగౌడ్, చెంగిచర్ల కురుమసంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.–బోడుప్పల్

## మల్లారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి


దమ్మాయిగూడ మున్సిపాలిటీ 13వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న కౌన్సిలర్ వసుపతి రమేష్ గౌడ్

**మేడ్చల్ కలెక్టరేట్, అక్టోబర్ 22:** బీఆర్ఎస్‌కు ఓటు వేసి మల్లారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కౌన్సిలర్ వసుపతి రమేశ్ గౌడ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం దమ్మాయిగూడ మున్సిపాలిటీ 13వ వార్డులో కౌన్సిలర్ పార్టీ నాయకులతో కలిసి ఇంటింటి కీ ప్రచారం చేస్తూ అభివృద్ధి,పథకాలను వివరిస్తూ ఓటు అభ్యర్థించారు. కార్యక్రమంలోనాయకులు, కార్యకర్తలు, ఆయా కాలనీల వాసులు పాల్గొన్నారు.

## బీజేపీలో ఇమడలేకే సొంత గూటికి..

**ఘట్‌కేసర్ రూరల్, అక్టోబర్ 22:** బీజేపీలో సామాన్య కార్యకర్తలకు ప్రాధాన్యత లేదని, ఆ పార్టీలో ఇమడలేక సొంత పార్టీ అయిన బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు మండల బీఆర్ఎస్ మాజీ ప్రధాన కార్యదర్శి కోమటిరెడ్డి ప్రవీన్ రెడ్డి తెలిపారు. మండల పరిధి ఎదులాబాద్‌లో మాట్లాడుతూ బీఆర్ఎస్ నుంచి గతంలో అనివార్య కారణాల వల్ల బీజేపీలో చేరి పార్టీని బలోపేతానికి ప్రయత్నిస్తుండగా ఆ పార్టీ నాయకులే అడ్డుకుని అవమానపరిచారని ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిలాంటి బీఆర్ఎస్ పార్టీలో ప్రతి నాయకుడు, కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని, ఆదిరించి ఆదుకుంటున్న సొంత పార్టీ బీఆర్ఎస్‌లోనే జీవితాంతం కొనసాగుతానని చెప్పారు.

## తీరొక్క రూపం..భక్తుల తన్మయత్వం


రాంపల్లి మహంకాళి ఆలయంలో శ్రీ దుర్గాదేవి అలంకరణలో


కీసరగుట్టలో దుర్గాదేవిగా అమ్మవారు భక్తులకు దర్శనం


దేవీశరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అవుషాపూర్‌లో జరిగిన హోమం కార్యక్రమంలో పాల్గొన్న కొండల్ రెడ్డి తంపతులు


మేడ్చల్ పట్టణంలోని గడిమైసమ్మ తల్లిని కాళికాదేవిగా అలంకరించారు.


తూంకుంట మున్సిపాలిటీలోని గాయత్రి మహాక్షేత్రంలో కనకదుర్గా దేవిగా అమ్మవారి అలంకరణ


నాగారం మున్సిపాలిటీలో మార్వాడీ సంఘం ఆధ్వర్యంలో దేవీ నవరాత్రులు ఘనంగా జరుగుతుందన్నాయి. అందులో భాగంగా ఆదివారం నిర్వహించిన ప్రత్యేక పూజలుచేసి మంత్రి దాండియా కార్యక్రమాన్ని ప్రారంభించారు.


బోడుప్పల్ పరిధి ఈస్ట్‌బాలాజీహిల్స్ కాలనీలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు.